# జేఎన్‌టీయూలో ఇరాన్ కాన్సులేట్ అధికారులు

బాలానగర్: హైదరాబాద్‌లోని ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ కాన్సులేట్ జనరల్ సభ్యులు జేఎన్‌టీయూ హైదరాబాద్ క్యాంపస్‌ను సోమవారం సందర్శించారు. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ విశ్వ విద్యాలయానికి విద్యా సహకారం అవకాశాలను అన్వేషించేందుకు కాన్సులేట్ వైస్-కాన్సుల్ మొహ్సేన్ మొఘద్దామి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఫాతిమా నఖ్వీ జేఎన్‌టీయూహెచ్ వీసీ డాక్టర్ టి. కిషన్ కుమార్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఇస్ఫహాన్ పబ్లిక్ విశ్వవిద్యాలయం 1946లో స్థాపించబడిన పురాతన ఇరానియన్ ఉన్నత విద్యా సంస్థల్లో ఒకటి. విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి, ఉమ్మడి పరిశోధన అవకాశాల గురించి చర్చించారు. జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, జేఎన్‌టీయూహెచ్ అకాడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, జేఎన్‌టీయూహెచ్ అకాడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. కామాక్షి ప్రసాద్ పాల్గొన్నారు.



జేఎన్‌టీయూహెచ్ వీసీ కిషన్ కుమార్‌తో సభ్యులు

## జేఎన్‌టీయూ విద్యార్థులకు 'ఎంటర్‌ప్రెన్యూర్ షిప్'పై అవగాహన




ఈడీసీ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జేఎన్‌టీయూ, సీఐటీడీ అధికారులు, విద్యార్థులు

**హైదరాబాద్ సిటీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి):** జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో 'ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ), జేఎన్‌టీయూ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) సంయుక్తంగా చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఉపకరిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి అన్నారు. అవగాహన కార్యక్రమంలో ఈఎస్‌టీడీ డిజైన్ ఇంజనీర్ కస్తూరి, సీఐటీడీ సీనియర్ కన్సల్టెంట్ శ్రీధర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి మాధవీకుమారి, ఈడీసీ సమన్వయకర్త నాగసుజాత, 100 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో అవగాహన సదస్సు




అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, హైదరాబాద్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఎంఎస్ఎంఈ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ సహకారంతో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. సీఐటీడీ హైదరాబాద్‌లోని ఈఎస్‌డీఎంలో డిజైన్ ఇంజినీర్ మాస్టర్ ట్రైనర్ సీహెచ్ కస్తూరి, హైదరాబాద్ ఎంఎస్ఎంటీ సీఐటీడీలో సీనియర్ కన్సల్టెంట్ ఏపీపీసీ శ్రీధర్ సిరిసిపల్లి ప్రసంగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.వి. నరసింహారెడ్డి హాజరయ్యారు. అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ టి. మాధవి కుమారి, ఈఈఈ ప్రొఫెసర్, ఈడీసీ సమన్వయకర్త డాక్టర్ కె. నాగసుజాత కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్లో ఆవిష్కరణల ప్రోత్సాహం

కేపీహెచ్బీ కాలనీ,మనం న్యూస్ : జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో విద్యార్థులకు వ్యవస్థాపకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఎస్ఎంఈ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ సహకారంతో ఈసీఈ విభాగం ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఆలోచనల ఆవిష్కరణ, వ్యాపార నమూనాల రూపకల్పన, నిధుల సమీకరణ, ప్రభుత్వ పథకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా యువతలో సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సిఐటీడి డిజైన్ ఇంజనీర్ సిహెచ్. కస్తూరి, సీనియర్ కన్సల్టెంట్ శ్రీధర్ సిరిసిపల్లి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా యూసెస్ట్ ప్రిన్సిపాల్ జి. వి. నరసింహ రెడ్డి హాజరయ్యారు. ఈసీఈ విభాగాధిపతి టి. మాధవి కుమారి, ఈడీసీ సమన్వయకర్త కె. నాగ సుజాత కన్వీనర్లుగా వ్యవహరించారు. సదస్సులో వంద మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.






మనం https://www.manamepaper.com/clip/146560
Hyderabad (14-10-2025)

## జేఎన్‌టీయూతో ఎంఓయూపై ఇరాన్ కాన్సులేట్ సభ్యుల చర్చలు



కాన్సులేట్ జనరల్ సభ్యులతో జేఎన్‌టీయూ వీసీ, రిజిస్ట్రార్, డైరెక్టర్ తదితరులు

**హైదరాబాద్ సిటీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి):** ఇరాన్‌లోని పురాతన విశ్వవిద్యాలయం ఇస్ఫహాన్ వర్సిటీతో విద్యా సహకార అవకాశాలపై ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ కాన్సులేట్ జనరల్ సభ్యులు జేఎన్‌టీయూ అధికారులతో సోమవారం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులను వారు కలిశారు. అనంతరం వైస్-కాన్సుల్ మొహ్సేన్ మొఘద్దామి, కాన్సులేట్ పీఆర్వో ఫాతిమా నఖ్వీ తదితరులు మాట్లాడుతూ రెండు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు, ఆచార్యుల మార్పిడి, ఉమ్మడి పరిశోధనకు ఉన్న అవకాశాలపై అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. త్వరలోనే జేఎన్‌టీయూతో అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకునేందుకు తాము ఎదురుచూస్తున్నట్లు కాన్సులేట్ సభ్యులు తెలిపారు. కాన్సులేట్ అధికారులతో జరిగిన సమావేశంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్ పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనపై సదస్సు



అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్(ఈడీసీ), సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ) సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఈసీఈ విభాగంలో పరిశ్రమల స్థాపనపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు పరిశ్రమల స్థాపన దిశగా ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ టి.మాధవీకుమారి, ఈడీసీ సమన్వయకర్త కె.నాగసుజాత, కస్తూరి, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఇరాన్ వర్సిటీతో ఒప్పందంపై చర్చ



మొఘద్దామిని సత్కరిస్తున్న వీసీ టీకేకే రెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ కాన్సులేట్ జనరల్ అధికారులు మొఘద్దామి, ఫాతిమా నఖ్వీ సోమవారం జేఎన్‌టీయూను సందర్శించారు. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ యూనివర్సిటీతో జేఎన్‌టీయూ ఒప్పందం విషయంపై చర్చించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.కామాక్షిప్రసాద్ పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో బదిలీలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని పలు అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రొఫెసర్లను బదిలీ చేస్తూ సోమవారం సాయంత్రం రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తాన్‌పూర్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న జి.నర్సింహను జగిత్యాల కళాశాల ప్రిన్సిపల్‌గా, ఇక్కడ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎస్.విశ్వనాథరాజును సుల్తాన్‌పూర్ ప్రిన్సిపల్‌గా నియమించారు. జగిత్యాల కళాశాల సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్వేతను సుల్తాన్‌పూర్ సీఎస్ఈ విభాగానికి బదిలీ చేశారు. జేఎన్‌టీయూహెచ్ సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ వి.వెంకటేశ్వరరెడ్డిని పాలేరు కళాశాల ప్రిన్సిపల్‌గా నియమించగా.. ఇక్కడ ప్రిన్సిపల్‌గా కొనసాగుతున్న డాక్టర్ డి.రమేశ్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ పాలేరు సీఎస్ఈ విభాగం హెడ్‌గా నియమించారు.